



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 301 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 19-02-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00



## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను

-మిగతా 2 లో

## భవిష్యత్ గ్రీన్ ఎనర్జీదే

### నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...

- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం**



ముంబయి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన

-మిగతా 2 లో




## మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే

- 11 ఏళ్ల బాలికపై అఘాయిత్యం కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- మహిళా గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలే:
- చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం నేరం కాదన్న" హైకోర్టు వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్.
- అలహాబాద్ హైకోర్టు తీర్పును తప్పుబట్టిన అత్యున్నత న్యాయస్థానం.

న్యూఢిల్లీ
మహిళ ఒంటిపైనున్న దుస్తులను లాగటం, ఆమె చెస్ట్‌పై తాకడం అత్యాచారమే అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. మహిళ దుస్తులు లాగడం, చెస్ట్‌పై తాకడం అత్యాచారం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపింది. దాంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది.కాగా, 2021 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. మార్గమధ్యలో ఆమెను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను అసభ్యంగా తాకారు. దుస్తులు లాగారు. దాంతో బాలిక అరుపులు విని చుట్టుపక్కల వాళ్లు అక్కడికి రావడంతో నిందితులు

-మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

- దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక
- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ
- మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసీ రంగం సిద్ధం



2 లో

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

- తరచూ వారితో సమావేశం అవుతున్నారు
- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
- కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో

-మిగతా 2 లో



## రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్

- రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం
- 2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా
- అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని,స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా

-మిగతా 2 లో

## ఫ్రాన్స్‌తో ఇండియా కీలక ఒప్పందాలు..

- ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందం
- 30,000 మందికి విద్యావకాశాలు.. ఉచిత వీసా
- రూ.3.25 లక్షలతో ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు
- ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు



2 లో

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

- స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు
- స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు



హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

-మిగతా 2 లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు.

-మిగతా 2 లో

## యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

- పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం
- దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు

న్యూఢిల్లీ,
ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది.

YouTube

-మిగతా 2 లో

## మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే

మొదటి తరువాయి

పరారయ్యారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. మహిళ చెస్ట్‌పై తాకినంత మాత్రాన, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన దాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమంటూ కేసును కొట్టివేసింది. ఈ తీర్పుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. దాంతో కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని విచారం వ్యక్తంచేసింది. దీనిపై కేంద్ర సర్కారు, ఉత్తరప్రదేశ్ సర్కారు స్పందనలు తెలుసుకుని తాజా తీర్పు వెలువరించింది.

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

మొదటి తరువాయి

ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷-రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

**తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి,**
**అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ**
**మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసీ రంగం సిద్ధం**

న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

మొదటి తరువాయి

చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# భవిష్యత్ గ్రీన్ ఎనర్జీదే

మొదటి తరువాయి

లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఏకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ఠ డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ÷ూతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

## ఇబ్రహీంపట్నం ఛైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

మొదటి తరువాయి

మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీంపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది.

## రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్

మొదటి తరువాయి

అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

## యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

మొదటి తరువాయి

తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్యయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రాన్స్‌తో ఇండియా కీలక ఒప్పందాలు..

- ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందం
- 30,000 మందికి విద్యావకాశాలు.. ఉచిత వీసా
- రూ.3.25 లక్షలతో ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు
- ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు

న్యూఢిల్లీ,
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మేక్రాన్, ప్రధాని మోదీ మధ్య చర్చల అనంతరం అనేక అంశాల్లో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం ఫ్రాన్స్‌లో చదివేందుకు భారతీయ విద్యార్థులకు అవకాశాలు మెరుగవ్వనున్నాయి. 2030



నాటికి అక్కడ భారతీయ విద్యార్థుల సంఖ్య 30,000కు పెంచాలని నిర్ణయించారు. ఇప్పుడు అక్కడ చదువుతున్న విద్యార్థుల సంఖ్య 10,000గా ఉంది. అంటే రాబోయే నాలుగేళ్లలో మరో 20,000 పెంచాలని భావిస్తున్నారు. దీని ద్వారా మన విద్యార్థులకు సులభంగా ఫ్రెంచ్ యూనివర్సిటీల్లో ఉన్నత చదువులకు అవకాశాలు వస్తాయి. మన విద్యార్థుల కోసం ముంబైలో అకడమిక్ హబ్ కూడా ఏర్పాటు చేస్తుంది ఫ్రాన్స్. అలాగే ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు నడుస్తున్నాయి. అలాగే భారతీయులకు ఫ్రాన్స్ ఉచిత వీసా అందిస్తుంది. అలాగే ఫ్రాన్స్ ద్వారా ఇతర దేశాలకు వెళ్లే భారతీయులు కూడా ఫ్రాన్స్‌కు వీసా లేకుండానే ప్రయాణించవచ్చు. అయితే, దీన్ని మొదటి ఆరు నెలలు పైలట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తారు. ఆ తర్వాత సమీక్షించి పూర్తిస్థాయిలో అమలు చేయడంపై నిర్ణయం తీసుకుంటారు. ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందాలు జరిగాయి.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్న టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకూడదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం హుస్నాబాద్ పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపురావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఆర్ఎన్ఐ ఉన్న పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని, పాత జీవో ప్రకారం కార్డులు అందించాలని, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తరువాత ఫెడరేషన్‌లో నూతనంగా చేరిన సభ్యులకు రాష్ట్ర కో కన్వీనర్ బాపురావు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి, మహమ్మద్ ఖుద్రత్ అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వరియోగుల మురళీధర్ స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

# అచ్చంపేట-కొల్లాపూర్కు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ డిమాండ్



**అచ్చంపేట, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు డీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. అచ్చంపేట నుండి లింగాల--దారారం క్యాంప్--రాయవరం--వడ్డీ రాయవరం--యాపట్ల మీదుగా కొల్లాపూర్ వరకు బస్సు నడపాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ చెప్పినప్పుడు బస్సు ఆ గ్రామాల మీదుగా వెళ్లిందని, అయితే గత పది రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించాలంటే అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దారారం, రాయవరం గ్రామ సర్పంచులు, ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని డీఎంకు అందజేశారు. బస్సు నడపకపోతే గ్రామ ప్రజలచే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిట్టల స్వామి, మల్లయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య ఉన్నత శిఖరాలకు దారి

## ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు విద్యార్థులకు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సూచించారు.విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ కీలక దశ అని, ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని అన్నారు. యువత దురాలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థి అని, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. హై స్కూల్‌కు పక్కా భవనం నిర్మాణం జరుగుతోందని, త్వరలో పనులు పూర్తవుతాయని చెప్పారు. మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల స్థలం, రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ కాలేజీల్లో ఉన్నత చదువులు పూర్తి చేసిన ఫ్యాకల్టీ ఉందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్‌రావు, ప్రిన్సిపాల్, డిఐఈఓ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జున స్వామి వారి ఆలయంలో బుధవారం కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొని స్వామి కల్యాణాన్ని దర్శించుకున్నారు.

# ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ ప్రవీణ్‌రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ పట్టణం 50వ డివిజన్ ప్రజలు తనపై చూపిన విశ్వాసం, నమ్మకం జీవితాంతం మరచిపోలేనిదని కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. ప్రజలు అందించిన విజయాన్ని తన జీవితంలో గొప్ప రుణంగా భావిస్తున్నానని, ఆ రుణాన్ని తీర్చుకోవడానికి డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.బుధవారం ఆయన డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రముఖులు ప్రవీణ్‌రావును అభినందించి సన్మానించారు. ప్రజలు ఎన్నికల్లో తనపై చూపిన ప్రేమ, అభిమానం స్పష్టంగా కనిపించిందని, ప్రజల ఆశీర్వాదంతోనే విజయం సాధించానని అన్నారు.డివిజన్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రవీణ్‌రావు స్పష్టం చేశారు.

# జేఈఈ అడ్వాన్స్‌లో ఏకలవ్య కల్వకుర్తి గురుకుల విద్యార్థుల హవా



**వెల్దండ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జేఈఈ మెయిన్ 2026 మొదటి విడత ఫలితాల్లో కల్వకుర్తి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. గత సంవత్సరం ఇద్దరు విద్యార్థులు ఎన్ఐటీలో సీట్లు సాధించగా, ఈ ఏడాది 10 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు.ప్రిన్సిపాల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించి, పేదరికం విజయానికి అడ్డంకి కాదని నిరూపించారని పేర్కొన్నారు.విద్యార్థులలో కొర్ర సాయి చరణ్ 84.62 పర్సంటైల్, ఇస్లావత్ రాజశేఖర్ 78.66, కేతావత్ మోహన్ 78.29, ముడావత్ గణేష్ 75.26 సాధించారు. మొత్తం 10 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ అర్హత సాధించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## గన్నేరువరం అభివృద్ధికై గుర్రం వాసు సంకల్పం

**గన్నేరువరం, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



అధిష్టానం అవకాశం ఇస్తే గన్నేరువరం జడ్పీటీసీ అభ్యర్థిగా మీ ముందుంటాను అని యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, మాజీ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు తెలిపారు.2009 నుంచి పార్టీకి సేవలందిస్తున్న ఆయన విద్యార్థి నాయకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. బెజ్జంకి మండల అధ్యక్షునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటాలు చేపట్టి, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నాయకత్వం ప్రదర్శించారు. గన్నేరువరం అభివృద్ధి కోసం గ్రామీణ మౌలిక వసతులు, విద్యా సదుపాయాలు, యువత ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత బాధ్యతలు చేపట్టి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని గుర్రం వాసు విశ్వాసం వ్యక్తం చేశారు.

# సిపి గౌస్ ఆలం సమక్షంలో నీలగిరి ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ





**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వారి కార్యాలయంలో నీలగిరి ఎక్స్‌ప్రెస్ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి నీలగిరి ఎక్స్‌ప్రెస్ ఒక వేదికగా నిలుస్తోందని ప్రశంసించారు. స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలను మరింతగా రాసి ప్రజలకు మరియు అధికారులకు వారధిగా పనిచేయాలని సూచించారు.కరీంనగర్ జిల్లాలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ,చట్టం ముందు అందరూ సమానం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.ఈ సందర్భంగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ రిపోర్టర్ బృందం కమిషనర్‌ను అభినందించింది. కార్యక్రమంలో నీలగిరి ఎక్స్‌ప్రెస్ జిల్లా ఇన్‌చార్జి దేవిశెట్టి నవీన్, కరీంనగర్ టౌన్ రిపోర్టర్ నిలిగొండ సురేష్, అక్కెనపల్లి నాగరాజు, తోడుపునూరి తిరుపతి మరియు నీలగిరి ఎక్స్‌ప్రెస్ బృందం పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్య



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: అత్తింటి వేధింపులు భరించలేక మమత (29) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ రూరల్ మండలంలో చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మమత, తాండూరు మండలం చంద్రపల్లి గ్రామానికి చెందిన కంబాల నరేష్‌ను ప్రేమించి 14 నెలల క్రితం వివాహం చేసుకుంది. గోదావరిఖనిలో నివాసం ఉంటూ సింగరేణి వన్ ఇంక్లైన్ బావిలో ఉద్యోగం చేసేవాడు. అయితే పెళ్లి అయిన కొద్ది రోజుల్లోనే భర్తతో పాటు అత్తింటి వారు కట్నం కోసం వేదింపులకు గురి చేయడం ప్రారంభించారు.మమత సోదరుడు మహేష్ ద్వారా రెండు నెలల క్రితం రూ. లక్ష నగదు ఇచ్చినా వేధింపులు ఆగలేదు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్త వద్ద కూడా అత్తింటి వారు ఆమెను మానసికంగా వేధించారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక మమత కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి హనుమాన్ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. మమత తండ్రి లింగంపల్లి పోషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త నరేష్‌తో పాటు అత్తింటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఘటనా స్థలాన్ని ప్రొబేషనరీ ఐపీఎస్ ఆఫీసర్ సోహం సునీల్, ఏసీపీ విజయ్‌కుమార్ పరిశీలించారు.

# పురుగుల అన్నం పెడుతున్నారని రోడెక్కిన గురుకుల విద్యార్థినులు









**వెల్దండ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులు ఆహార సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా, నాణ్యతలేని అన్నం అందిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురవడంతో వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థినులు ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి, నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎస్సై కురుమూర్తి విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా గురుకుల కోఆర్డినేటర్, జోనల్ కోఆర్డినేటర్‌తో సమావేశమై తగిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ, ఉపసర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, మాజీ సర్పంచ్ జంగిలి నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతో ఆమనగల్లు అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పరస్పర సహకారంతో ఆమన గల్లు అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్య నాయక్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి పూల బోకెను అందజేశారు. ఆమనగల్లు అభివృద్ధికి, మున్సిపాలిటి పరిధిలో చేపట్టాల్సిన పనులపై చర్చించినట్లు సమాచారం. ప్రజా సమస్యల పరిష్కారానికి పరస్పర సహకారంతో ముందుకు సాగుదామని ఇరువురు నిర్ణయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి, మానయ్య,పూసలి సత్యం,రాజేందర్ నాయక్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వరప్పకు ఘన సన్మానం



**షాద్‌నగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన అగ్గనూరు బసవేశ్వరప్పను సామాజికవేత్త నీల రవీందర్, గంతల శివరాజు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో బసవేశ్వరప్ప తనదైన ముద్ర వేస్తారని, ప్రజల సమస్యల పరిష్కారమే ఆయన ధ్యేయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బసవేశ్వరప్ప మాట్లాడుతూ, అందరి సహకారంతో షాద్‌నగర్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## వికలాంగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వికలాంగుల కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు భవనం, స్పైనల్ కార్డ్ బాధితులు, మస్కులర్ వికలాంగులకు నెలనెలా మందులు, అవసరమైన వస్తుసామాగ్రి అందించాలని కోరారు. నియోజకవర్గంలో వికలాంగుల భవనం నిర్మించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, భవిష్యత్తులో తమ అమ్మగారి జ్ఞాపకార్థంగా దివ్యాంగుల భవనం కోసం ఐదువందల గజాల స్థలాన్ని కేటాయిస్తానని, అవసరమైతే స్వంత నిధులతోనే భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పబ్బు రాజు, వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ, ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ, మహిళా నాయకురాలు యశోద, గోదకొడిదల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ) లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా హైందవిక, డిఇఓ గా షోయబ్, ఎంఈఓ గా మెహరాజ్, కమిషనర్ గా భార్గవి, ఇంకా మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ,ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉండడం పై విద్యార్థులు సంతోషాన్ని వారి తల్లిదండ్రులతో, తోటి విద్యార్థులతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తనూజ, ఉపాధ్యాయులు మల్లేష్ ,సౌజన్య ,యాదగిరి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ స్టేట్ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి




**రంగారెడ్డి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) స్టేట్ డైరీని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యుడు మిద్దెల సత్యనారాయణ, నాయకులు మల్లేష్, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

-మంత్రి :కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి ,విద్యనే భవిష్యత్‌కు బలమైన పునాది అని పేర్కొన్నారు..బాలికలు అన్ని రంగాల్లో రాణించే సామర్థ్యం కలవారని,పట్టుదలతో చదువుకుంటే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ప్రోత్సహించారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని,పాఠశాలలు మరియు కళాశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల,నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు..విద్యార్థినులు తమ ప్రతిభను వెలికితీసి రాష్ట్రానికి,దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు..

## ముప్పిరితోట మామిడితోట వేలం.



ముప్పిరితోట గ్రామపంచాయతీలో మామిడి తోట వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు.

**ఎలిగేడు, ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎలిగేడు మండలంలోని ముప్పిరితో జీపీ కార్యాలయం ఆవరణలో బుధవారం గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 295లో పంచాయతీకి చెందిన 22ఎకరాల విస్తీర్ణంలోగల మామిడి తోటకు 2025-26గాను వేలం పాటను జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు అధికారులు నిర్వహించారు. ఈ వేలం పాటలో ముత్యం లచ్చయ్య, ముత్యం శంకరయ్యలు పాల్గొనగా మామిడితోటను ముత్యం లచ్చయ్య రూ. 7లక్షల 05వేలకు వేలం పాటలో దక్కించుకున్నాడు. కార్యక్రమంలో సర్పంచ్ రామిడి శైలజ-వెంకట్రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ మారం రాయమల్లు, ఎంపీవో కిరణ్, పంచాయతీ కార్యదర్శి శిరీష, వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి




**మహబూబాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యార్థులు మంచి అలవాట్లతో చదువుకుంటూ దుర్వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భారతదేశం నిర్మితమవుతుందని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ అన్నారు. బుధవారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, సీరోల్‌లో న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి దశలో క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను సకారాత్మక దృక్పథంతో వినియోగించుకోవాలని సూచించారు. వ్యసనాలకు లోనై చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టం ఉపేక్షించదని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన డ్రగ్స్‌పై లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షాలిని ద్వేది, ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, రవి బిష్ణయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం

-- ఎక్సైజ్ సీఐ చిరంజీవి



**మహబూబాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్, నలంద డిగ్రీ కాలేజీలో గంజాయి మరియు మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఎక్సైజ్ సీఐ జి. చిరంజీవి విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా, తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టేలా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మౌనిక, కానిస్టేబుళ్లు వెంకట నరసయ్య, యాదగిరి, రాజు శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, నలంద డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# కనీస సౌకర్యాల కోసం రోడ్డు ఎక్కిన గురుకుల విద్యార్థులు

-- ఆర్.సి.ఓపై సస్పెన్షన్ డిమాండ్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని, నాణ్యతలేని భోజనం పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా, వారిని దుర్భాషలాడుతూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. సమస్య పరిష్కారం కోరుతూ విద్యార్థులు ధర్నా చేపట్టగా, అక్కడికి చేరుకున్న ఆర్.సి.ఓ విద్యార్థుల పట్ల అసభ్య పదజాలంతో విరుచుకుపడటంపై తీవ్ర నిరసన వ్యక్తమైంది.డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కేలోత్ సాయికుమార్, నేతలు శాంతికుమార్, సూర్యప్రకాశ్ మాట్లాడుతూ, విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించడం రాష్ట్రానికి సిగ్గు చేటు అని మండిపడ్డారు. విద్యార్థుల గొంతు నొక్కడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.విద్యార్థి సంఘాలు కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులపై వేధింపులకు పాల్పడుతున్న వార్డెన్, సంబంధిత సిబ్బందిని తొలగించాలని, ఆర్.సి.ఓపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు బిర్రు గౌతమ్, సల్మాన్, గురుకుల విద్యార్థులు చింటూ, యస్వంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో మెగా మహిళా జాబ్ మేళా



**మహబూబాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్‌లో గల తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కళాశాల భవనంలో మెగా మహిళా జాబ్ మేళా నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా ఆర్.సి.ఓ శ్రీమతి పి. రత్నకుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. బిందు మాధురి మాట్లాడుతూ, పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్, పాలిటెక్నిక్, ఫార్మసీ, వృత్తి విద్య, నర్సింగ్ ఉత్తీర్ణత పొందినవారు, అలాగే ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.మహిళలు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇది అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9676985576, 8309802501, 9866442089 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# అధునాతన పార్కు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ,ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండు కోట్లతో శివాజీ నగర్ పార్క్ ,పద్మావతి కాలనీ 41వ డివిజన్‌లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించబోయే అధునాతన పార్క్ పనులకు రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు..ఈ పార్క్ ద్వారా ప్రజలకు విశ్రాంతి వాతావరణం,పిల్లలకు ఆట స్థలం,వృద్ధులకు నడక మార్గాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి గారు రెండు సంవత్సరాల్లో నల్లగొండను స్మార్ట్ సిటీగా,రాబోయే పది ఏళ్లలో ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు..పట్టణంలో రౌడీయిజం,గంజాయి వంటి అక్రమాలను అణచివేస్తూ శాంతి,సామరస్యాలకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. 24 గంటల తాగునీరు,పరిశుభ్రత,శానిటేషన్,పార్కుల అభివృద్ధి,విద్యుత్ సబ్‌స్టేషన్లు,రూ. 900 కోట్ల ఔటర్ రింగ్ రోడ్,అంగన్వాడీలు,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,న్యాక్ బిల్డింగ్,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్,ఎస్ఎల్‌బీసీ లైనింగ్,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు వంటి పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రాజకీయాలకతీతంగా పనులే ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,మేయర్ బుర్రి చైతన్య ,జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ , ఎస్పీ శరత్ చంద్ర పవార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు





**- 1కోటి 16లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణీ.**
**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**

**దేవరకొండ,ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేవరకొండపట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ఎమ్మెల్యే బాలు నాయక్,ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు.అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడిఏ శ్రీలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,ఏఎంఏఓలు లు రవి కుమార్, రహేన, లక్పతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసియస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాట వేగుచుక్క కామ్రేడ్ శేఖర్ రెడ్డి

**- చివరి శ్వాస వరకు పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన మెరుగని కమ్యూనిస్టు కామ్రేడ్ శేఖర్ రెడ్డి.**
**- 40వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నాయకులు.**



**దేవరకొండ,ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజా పోరాటపు వేగుచుక్కగా కార్మిక కర్షక పోరాటాల వెలుగు రేఖగా తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజల కోసం పాటుపడిన విరామమెరగని కమ్యూనిస్టు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి,ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అమరజీవి కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి 40వ, వర్ధంతి సందర్భంగా ఖానాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఎర్రజెండాలు చేతబట్టి డప్పు చప్పులతో కామ్రేడ్ శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్దకు ర్యాలీగా చేరి స్తూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుమారుడు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి,ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం,కార్మిక కర్షకుల కోసం దేవరకొండ నియోజకవర్గం లో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో మొదటి వరుసలో ఉండి ఉద్యమంలో అగ్రభాగాన నిలిచేవారని కామ్రేడ్ శేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి తన చివరి శ్వాస వరకు పనిచేస్తూ ప్రజల కోసం పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. దేవరకొండ తాలూకా యువజన కార్యదర్శిగా పనిచేసి నియోజకవర్గంలో యువజన సంఘాన్ని బలోపేతం చేశారని, ఖానాపూర్ సర్పంచిగా గ్రామ అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతానికి కార్యకర్తల సంక్షేమానికి పాటు పడ్డారని, మండలాలు ఏర్పాటు అయ్యాక మొదటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిండి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని,డిండి ఆయకట్టు దారుల ప్రధాన కార్యదర్శిగా,రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాల బలోపేతం కోసం విరామ మెరుగని కమ్యూనిస్టుగా ఆయన రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని ఆయన జీవితం నేటి తరానికి,యువతకు,పార్టీ నాయకత్వానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన చనిపోయి 40 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రజల్లో ఆయన చేసిన పోరాటాలు, కార్యక్రమాలు ప్రజలు మాట్లాడుకోవడం, చర్చించుకోవడం గర్వించదగ్గ విషయమని విజేందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వడ్డెమాను లచ్చయ్య,శాఖ కార్యదర్శి కొత్తగొల్ల చిన జంగయ్య,కొత్తగొల్ల పేద జంగయ్య, తాటికొండ శ్రీను, వేముల శ్రీను, మాద్గుల శ్రీను, దామోదర చారి,వెంకటయ్య,పార్టీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన కార్పొరేషన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను

## మేయర్ శ్రీనివాస్ వ్యాఖ్యలు



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ ప్రజలు బీజేపి పై నమ్మకంతో మేయర్ బాధ్యతలు అప్పగించారని, ఆ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో పనిచేస్తానని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. 66వ డివిజన్‌లో 13.5 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్ వంగల పవన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారంలో ఒక రోజు డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటానని, కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కరీంనగర్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. మౌలిక వసతులకు పెద్దపీట వేసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, వేసవిలో తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు వంగల పవన్, గుగ్గిలపు రమేష్, సోమిడి వేణు ప్రసాద్, బండ రమణారెడ్డి, కె.పీ. చంద్ర, తాటి ప్రభావతి, కన్న కృష్ణ, బీజేపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాయకులు చిట్టి కరుణాకర్, సురేష్, సాయి కృష్ణ, కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం ఎవ్వరికీ వ్యతిరేకం కాదు

## రామ్ మాధవ్



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సంఘం ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించి దేశ ఉన్నతి కోసం పని చేయాలని కోరుకుంటుందని ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యుడు రామ్ మాధవ్ అన్నారు. కరీంనగర్ పట్టణంలో జరిగిన ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సంఘాన్ని అర్థం చేసుకోవడం కష్టం, అపార్థం చేసుకోవడం సులువని అన్నారు. సంఘం కొత్త సిద్ధాంతాన్ని చెప్పడం లేదని, వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణ, మహాభారతాల పరంపరలోని అంశాలనే ప్రతిపాదిస్తుందని వివరించారు. అరవింద ఘోష్, బాలగంగాధర తిలక్, గాంధీ, అంబేద్కర్ లు కూడా ఇదే ఆలోచనతో పనిచేశారని, డాక్టర్ హెడ్గేవార్ అదే పరంపరలో సంఘాన్ని స్థాపించారని చెప్పారు. సంఘం వందేళ్ల ప్రయాణాన్ని నాలుగు దశలుగా వివరించారు. మొదట అవరోధాలను ఎదుర్కొంది, తరువాత ప్రజల్లోకి వెళ్లి అనుకూల వాతావరణాన్ని నిర్మించుకుంది, మూడవ దశలో సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేసింది, నాలుగవ దశలో సామాన్య ప్రజల్లోకి విస్తరించిందని తెలిపారు. భవిష్యత్ భారత నిర్మాణం కోసం సంఘం పంచ పరివర్తనను ముందుకు తీసుకెళ్తుందని రామ్ మాధవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విభాగ్ సహసంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలకులు నిరంజన చారి, జిల్లా సహసంఘచాలకులు ఎలగందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు






**మానకొండూరు, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు ఆడపిల్లల భవిష్యత్తును అంధకారం చేస్తాయని, 2006 బాల్య వివాహ నిషేధ చట్టం ద్వారా ఇలాంటి అకృత్యాలకు అడ్డుకట్ట వేయాలని న్యాయవాదులు పిలుపునిచ్చారు. అలాగే బాలలపై లైంగిక వేధింపులను అరికట్టే పోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల ముప్పు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టం అందరికీ సమానమని, పేదరికం కారణంగా న్యాయానికి దూరం కాకూడదని, న్యాయ సేవా అధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, కిరణ్ కుమార్, యస్.వి.ఆర్. కృష్ణ, బలుసుల శాంతి కుమార్, తిరుమణి అశ్విని, కొత్తకొండ శంకర్, దుంపేటి శ్రీనివాస్ తదితర న్యాయవాదులు ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు న్యాయపరమైన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సదస్సు విద్యార్థుల్లో సరికొత్త చైతన్యాన్ని నింపిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక




**పాలకుర్తి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలకుర్తి మండలం బీసీ కాలనిలోని యూనివర్సల్ స్కూల్‌కు చెందిన 15 మంది విద్యార్థులు సీఎం కప్ తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈనెల 20 నుండి జరిగే అథ్లెటిక్, సైక్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నారని పీఈటి కల్వల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు పోటీలలో పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**పాలకుర్తి, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాలకుర్తి మండలం బీసీ కాలనిలోని యూనివర్సల్ స్కూల్‌కు చెందిన 15 మంది విద్యార్థులు సీఎం కప్ తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈనెల 20 నుండి జరిగే అథ్లెటిక్, సైక్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నారని పీఈటి కల్వల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు పోటీలలో పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభా పోటీల వలన విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి



**హుస్నాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అక్కన్నపేట మండలంలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ ప్రతిభా పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయని, శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడంలో సహకరిస్తాయని తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హుస్నాబాద్ ఎంఈఓ బండారు మనీలా, ప్రధానోపాధ్యాయుడు వాసుదేవారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని, డిజిటల్ విద్యలో భాగంగా ఖాన్ అకాడమీ వీడియోలను వీక్షిస్తూ శాస్త్రీయ పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. తరువాత ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అక్కన్నపేట మండలం నుండి బి. హర్షవర్ధన్, ఈ. భువన కృతి, బి. మనోజ్ఞ, హుస్నాబాద్ మండలం నుండి కే. ఆశ్రిత్ సాయి, యం. రుచిక, ఏ. సాహితి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఈవీఎం గోదాం తనిఖీ

## - కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోదాంలను తనిఖీ చేసి నివేదిక పంపుతున్నామని తెలిపారు. భద్రతా ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపి ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, టిడిపి ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్, సిపిఎం ప్రతినిధి డి. నరేష్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మార్చి 31లోగా పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు జరుపుకునేలా చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అలుగునూరు, కోతి రాంపూర్ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పనుల ఖర్చు, ఇసుక--ఇటుక ధరలు, బిల్లుల చెల్లింపులపై వివరాలు తెలుసుకున్నారు. బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలని, పెండింగ్‌లో పెట్టవద్దని, పనులు వేగవంతంగా జరగాలని సూచించారు. ఇసుక, ఇటుక, సిమెంట్ కొంత చౌకగా లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, దగ్గర్లోని క్వారీల నుంచి సరఫరా చేయాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో ఇండ్ల నిర్మాణం ప్రోగ్రెస్ బాగుందని కలెక్టర్‌తో పాటు అధికారులను అభినందించారు. తరువాత ఆర్ అండ్ బి అతిథి గృహంలో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో సమావేశమై డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పమీలా సత్పతి సమక్షంలో ఇసుక కమిటీ సమావేశం




**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నదులపై చెక్‌డ్యామ్‌లు నిర్మించిన చోట ఎగువ, దిగువ 300 మీటర్ల వరకు ఇసుక తవ్వకాలు నిషేధమని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. నదీ ప్రవాహాలకు సంబంధించిన సరిహద్దులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, టీజీఎండీసీ, పోలీస్ అధికారులు సమన్వయంతో ఇసుక రీచ్‌లను తనిఖీ చేయాలని సూచించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో గ్రౌండ్ వాటర్ డీడీ శ్యాంప్రసాద్ నాయక్, డిపిఓ జగదీశ్వర్, జిల్లా జియాలజిస్ట్ ప్రసన్న, డీఈఈ రాజేందర్, డిప్యూటీ డీఈ వేణుగోపాల్, మైన్స్ ఏడీ రాఘవరెడ్డి, టీజీఎండీసీ పీడీ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ రవి, ఆర్ఓ కనుక జ్యోతి పాల్గొన్నారు.

# మండల పరిషత్ ఎన్నికల్లో జాగృతి జెండా ఎగరేయాలి

- గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. కరీంనగర్ జాగృతి కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లకవాత్ రూప్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రానున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో జాగృతి తన సత్తా చాటుతుందని, గ్రామ స్థాయి వరకు సంస్థను బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. హరిప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు, కాల్వల ప్రాజెక్టుల మరమ్మత్తులు, ఆటో కార్మికుల సమస్యలపై త్వరలోనే ఉద్యమాలు చేపడతామని తెలిపారు. మహిళలకు 2500 రూపాయల నగదు, వృద్ధులు--వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, మహిళలను కోటీశ్వరులను చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అధివాసి విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమజాన్ ఏర్పాట్లపై బీజేపి మైనార్టీ మోర్చా వినతి



**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాబోయే పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ బీజేపి మైనార్టీ మోర్చా నేతలు మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. మస్జిద్ పరిసర ప్రాంతాలు, మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. రమజాన్ సందర్భంగా మస్జిద్‌ల వద్ద వీధి దీపాలు, పరిశుభ్రత, ఇఫ్తార్ అనంతరం చెత్త తొలగింపు, తగినంత నీటి సరఫరా, సేహరీ సమయాల్లో హోటళ్లను ఆలస్యంగా నిర్వహించేందుకు అనుమతి, తరావీహ్ నమాజ్ సమయంలో తాత్కాలిక రహదారి మూసివేతలు, భద్రతా ఏర్పాట్లు, దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీ మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి చేశారు. పవిత్ర రమజాన్ మాసం శాంతియుత వాతావరణంలో జరగడానికి మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు.

# ఘనంగా టీఈఎస్ ఈడబ్ల్యూ డైరీ ఆవిష్కరణ



**మానకొండూర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ విడుదల చేసిన 2026 సంవత్సరపు డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆవిష్కరణకు ముందు వారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసన మండలి మాజీ సభ్యుడు దర్పెల్లి రాజేశ్వరరావు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**గన్నేరువరం, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: గన్నేరువరం మండలం గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద ఓ వ్యక్తి డివైడర్‌ను ఢీకొని పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. టోల్‌గేట్ సిబ్బంది వెంటనే అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అటుగా వెళ్తున్న మైలారం గ్రామానికి చెందిన వ్యక్తులు గాయపడిన వ్యక్తిని గుర్తించి, అతను గన్నేరువరం మండలం మైలారం గ్రామానికి చెందినవాడని నిర్ధారించారు. వెంటనే అతని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు.

# పోతారంలో మంచినీటి కొరతకు ముగింపు



**హుస్నాబాద్, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరు, మోటార్, పైప్‌లైన్‌ను బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మండల బీజేపి అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామ ప్రజల తరఫున ముదిరాజ్ సంఘం, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు తన పరిధిలోని ప్రతి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత




**కరీంనగర్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా సహకరించాలని ఆమె కోరారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో అమ్మకాలను పరిశీలించాలని, వైద్యుల చీటీ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్‌తో పాటు మద్యపానం, ధూమపానం అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు 37 కేసులు నమోదు చేసి 87 మందిని అరెస్టు చేశామని, 42 కిలోల 225 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో కరీంనగర్ భవిత విద్యార్థుల ప్రతిభ





**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్‌లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగ క్రీడా పోటీల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన భవిత కేంద్రాల విద్యార్థులు ప్రతిభ చాటారు. చిగురుమామిడి భవిత కేంద్రానికి చెందిన రెంటాల సాత్విక్ రెడ్డి అండర్--14 మానసిక దివ్యాంగుల రన్నింగ్ విభాగంలో మూడో బహుమతి సాధించాడు. తిమ్మాపూర్ మండలం మోహమ్మద్ అమన్ ఖాన్ అండర్--14 బధిరుల విభాగంలో రెండో బహుమతి కైవసం చేసుకున్నాడు. కరీంనగర్ రూరల్ మండలం ఏలూరి పవన్ సాయి అండర్--14 మానసిక దివ్యాంగుల విభాగం 50 మీటర్ల పరుగు పందెంలో మూడో బహుమతి సాధించాడు.
**కలెక్టర్, డీఈవో అభినందన:** విజయం సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్, జిల్లా విద్యా అధికారి అభినందించారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ప్రశంసించారు. ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పోటీలకు విద్యార్థులను తీసుకెళ్లిన వారిలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు, ఐ.ఈ.ఆర్.పి.ఎస్ రాపర్తి గణేష్, శ్రీలత, తిరుపతి, తల్లిదండ్రులు ఉన్నారు.

# ఘనంగా విధాత సినిమా పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో విధాత సినిమా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ, విధాత సినిమా అన్యాయం జరిగే చోట పోరాటం చేస్తూ పేదవారి, బలహీన వర్గాల పక్షాన నిలబడే గొప్ప చిత్రం అని పేర్కొన్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకుల్లో స్ఫూర్తి నింపుతుందని, చిన్న చిత్రాలకు ప్రభుత్వాలు కూడా



సహకారం అందించాలని అభిప్రాయపడ్డారు. సినిమా నిర్మాతగా విశ్వకర్మ ముద్దుబిడ్డ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వ్యవహరించారు. ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ రవీందర్, మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు వాల సుప్రజ, గాదపాక రవీందర్, స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పందిళ్ళ శంకర్, తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షుడు పోలోజు రాజ్ కుమార్, కళాకారులు నాదమునుల రామారావు, గాయకులు చిట్టి దేవేందర్ రెడ్డి, రచయిత వేముల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తే అడ్రస్ ఎందుకు గల్లంతాయే..?


- గెస్ట్ హౌజ్లు సేవ కోసమే అయితే బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలందరికి ఉన్నాయా..?
- మండలానికో గెస్ట్ హౌజ్ పేర సెటిల్మెంట్లు చేసింది నువ్వు కాదా..?
- స్వతహాగా వ్యాపారస్తునివి కాబట్టే రాజకీయాన్ని వ్యాపారం చేశావ్
- నీ రాజకీయ వ్యాపారం తట్టుకోలేకే నియోజకవర్గం నుండి ప్రజలు తరిమేసిన్రు
- రాజకీయ అనిశ్చితి తట్టుకోలేక స్వంత గూటికి చేరి ప్రవచనాలు పలికితే నమ్మేదెవరు
- నియోకవర్గ ప్రజలకు రాజకీయ వ్యాపరస్తులు అవసరం లేదు
- ఓటమి తట్టుకోలేక నువు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలు పట్టించుకోరు
- నీ స్వార్థ రాజకీయాలకు వర్ధన్నపేట బలయ్యేందుకు సిద్ధంగా లేదు అరూరి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట,ఫిబ్రవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సంక్షేమం. ఉద్యోగాల పేర నమ్మించి 10 ఏండ్లు అధికారం ఎలగబెట్టిన అరూరి రమేష్ నియోజకవర్గంలో ఎలగబెట్టిందెందో ప్రజలకు చెప్పకుని ఆశిర్వాదం పొందే సత్తా లేక నిత్యం ప్రజల మధ్య సామాన్యుల ఇంటి బిడ్డగా గడగడపకు సంక్షేమ పథకాలను తీసుకెళుతున్న ప్రజా నాయకుడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నాగరాజుపై మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ చేసిన వ్యాఖ్యలపై కుల్ల యాకాంతం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో యాకాంతం. మాట్లాడుతూ ఇంత చేశాం అంత చేశాం అని మీడియా ముందు గప్పాలు కొట్టడం అరూరి రమేష్ కు వెన్నతో పెట్టిన విద్యే అయినా మీ విద్యను ఇంకా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. ఇంకా మాటల గారడి ప్రదర్శించి అక్రమ సొమ్మును వెదజల్లి అధికారాన్ని పొందాలని చూస్తే రాజకీయంగా ఇంకా పాతాలానికి తొక్కేందుకు వర్ధన్నపేట ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందనే విషయాన్ని మరిచిపోవద్దని యాకాంతం హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఏం చేశారని అరూరి రమేష్ మాట్లాడడానికి సిగ్గుండాలని కళ్లముందే సామాన్యుల సంక్షేమం కనబడుతున్నా బీ.ఆర్.ఎస్ పార్టీని వచ్చిన ప్రతి ఎన్నికల్లో బొందబెడుతున్నా ఇంకా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం వారి కుట్ర రాజకీయాలకు చక్కని ఉదాహరణగా కనిపిస్తున్నదని అన్నారు.


రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కో హామీని నేరవేరుస్తూ వస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు వచ్చిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నిండు మనసుతో ఆశీర్వదిస్తూ ప్రజాపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నప్పటికి బీఆర్ఎస్ నాయకులు కళ్లున్న గుడ్డివాళ్లలా వ్యవహరించడం వారి రాజకీయ మరుగుజ్జుతనానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో సామాన్యులకు అవసరమైన రేషన్ కార్డులు అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే ఇచ్చి సామాన్యుల కడుపు నింపేలా 3 కోట్ల మందికి పైగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ చరిత్ర తిరగాసిందన్నారు. అంతేగాక సామాన్యుల చిరకాల కోరిక అయిన డబుల్ బెడ్రూం పక్కా ఇళ్లను ఏలాంటి బేషజాలు లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇండ్లను మంజూరు చేసి బిల్లులు సక్రమంగా అందిస్తూ ఇళ్ల నిర్మాణాలను సాఫీగా సాగిస్తున్న విషయాన్ని అరూరి తెలుసుకోవాలన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో సంక్షేమమే చేసినట్లైతే అరూరి రమేష్ దమ్ముంటే ఎంతమంది బీదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇచ్చారో –చెప్పాలని యాకాంతం ఎద్దేవా చేశారు. వివాహమై ఏండ్లు గడిచిన సామాన్యులకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అరూరి బీదలకు సంక్షేమం చేశానని చెప్పుకోవడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు నిదర్శమని అన్నారు. అడ్డగోలు మాటలు చెప్పి అధికారం 10 ఏండ్లు చేలాయించిన అరూరి రమేష్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పేర వ్యాపారం చేసింది నిజం కాదా..? ఎమ్మెల్యే ముసుగులో వ్యాపారం చేస్తూ భూ దందాలు, కష్టాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలను సాగించి వందల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించింది. నిజం కాదా..? ప్రజలకు సేవ చేసే నాయకుడు ప్రజల్లో ఉండాలే తప్ప మండలానికో ఫాం హౌజ్ కట్టుకుని అందులో రాజకీయ సెటిల్ మెంట్లు చేయడమే గాక ఎన్నికల ముందు ఇంటింటికి తిరిగి చెక్కులు పంపిణీ చేసే ఆరూరి రమేష్ ఎన్నికలు ఆయ్యాక ఫాంహౌజ్లకు పిలిచి నీ వక్రబుద్ధి చూపింది గాక ఇంకా ప్రజల కోసమే ఫాం హౌజ్లు కట్టుకున్నానని చెప్పడానికి సిగ్గు లేదా అని యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అరూరి రమేష్ ఇప్పటికైనా ప్రజల నాడిని తెలుసుకుని నీ రాజకీయాలు, నీ పార్టీ రాజకీయాలు చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే నాగరాజు పై పిచ్చి మాటలు మాట్లాడితే నియోజకవర్గంలో కనీసం తిరగకుండా ప్రజలే తిరగబడడం ఖాయం, తగిన బుద్ధి చెప్పడం తథ్యం అని యాకాంతం హెచ్చరించారు.

## బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా యూనస్?



**ఢాకా ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రహ్మాన్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, ఇప్పటివరకు తాత్కాలిక సారథిగా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ యూనస్ భవితవ్యంపై సందిగ్ధత నెలకొన్నది. ఈ క్రమంలోనే ఆయన దేశ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టవచ్చని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న మహ్మద్ షాబుద్దిన్ త్వరలోనే పదవి నుంచి దిగిపోవచ్చని సమాచారం. వాస్తవానికి ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ, పదవి నుంచి వైదొలగేందుకు షాబుద్దిన్ అంగీకరించినట్టు తెలుస్తున్నది.


## జపాన్ ప్రధానిగా మళ్లీ తకైచీ




**టోక్యో : ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
జపాన్ ప్రధానిగా తకైచీ తిరిగి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తకైచీకి చెందిన లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఆ దేశ పార్లమెంట్ బుధవారం ఆమెను ప్రధానిగా అధికారికంగా ఎన్నుకున్నది.జపాన్ తొలి మహిళా ప్రధానిగా గత అక్టోబర్‌లో ఎన్నికైన తకైచీ, మధ్యంతర ఎన్నికలకు వెళ్లిన విషయం విదితమే. గతవారం వెలువడిన ఫలితాల్లో ఆమె పార్టీ అఖండ విజయం సాధించింది. గత క్యాబినెట్ సభ్యులందరినీ ఈ సారి కూడా ఆమె కొనసాగించే అవకాశం ఉన్నది. దిగువ సభలో ఆమె పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కడంతో విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఆమెకు మరింత స్వేచ్ఛ లభించనున్నది.

## ‘నేను భారత్‌కు తిరిగిరాలేను’..

**బాంబే హైకోర్టుకు స్పష్టంచేసిన విజయ్ మాల్యా**





**బాంబే ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా .. తాను భారత్‌కు తిరిగిరాలేనని బాంబే హైకోర్టు కు తెలియజేశారు. తాను బ్రిటన్‌ను దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందువల్ల తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తాననేది కచ్చితంగా చెప్పలేనని మాల్యా పేర్కొన్నారు. ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ (ూఎఅ ఐవయుఱ).. బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సబ్మిట్ చేశారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని ఆ సబ్మిషన్‌లో అమిత్ దేశాయ్ పేర్కొన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అనఖాద్‌లతో కూడిన ధర్మాసనం.. గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై.. అతను భారత్‌కు రాకుండా విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా.. లేదా..? అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో విజయ్ మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సబ్మిట్ చేశారు. మాల్యా పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదని దేశాయ్ వాదించారు. కాగా మాల్యా 2016 మార్చి నుంచి యూకేలో ఉంటున్నారు. లోన్‌ల ఎగవేత, మనిలాండరింగ్ తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనను 2019లో పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించారు.

## మళ్లీ విస్తరిస్తున్న అల్‌ఖైదా!



**జెనీవా :ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
అనేక దేశాలు నియంత్రించాలని చూసినా, ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా మళ్లీ తన సామర్థ్యాన్ని పెంచుకొంటున్నట్టు ఐరాస పర్యవేక్షణ బృందం నివేదిక వెల్లడించింది. అమెరికాలో 9/11 దాడుల సమయంలో ఆ సంస్థ 5 వేల మంది సభ్యులను కలిగి ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 25 వేలకు చేరుకుందని తెలిపింది.బ్రిటిష్ ఎం16 తదితర నిఘా సంస్థల సమాచారం మేరకు ఈ సంఖ్యను వెల్లడించింది. తమ వార్షిక ఉగ్రవాద ముప్పు నివేదికలో ఈ విషయాలను తెలియజేసింది. ఐసిస్ లాంటి సంస్థలు పుట్టుకొచ్చినా అల్‌ఖైదా తన కార్యకలాపాల నుంచి వెనక్కి తగ్గలేదని నివేదిక వివరించింది. ఇప్పటికీ ఆ సంస్థ కుట్రలు, దాడులకు ప్రణాళికలను రచిస్తున్నదని తెలిపింది.

## భారీగా భారతీయులను వెనక్కి పంపిన కెనడా



**ఒట్టావా, ఫిబ్రవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
తమ దేశంలోని అక్రమ భారత వలసదారులను కెనడా ప్రభుత్వం నిశ్శబ్దంగా తొలగించింది. 2025లోని మొదటి 10 నెలల్లో మొత్తం 18,500 మంది విదేశీయులను వెనక్కి పంపగా, అందులో 2,500 మందికి పైగా భారతీయులు ఉన్నారు. కెనడియన్ బోర్డర్ సర్వీసెస్ ఏజెన్సీస్ (సీబీఎస్ఏ) విడుదల చేసిన డాటా ప్రకారం 2025, అక్టోబర్ వరకు 18,785 మంది అక్రమ వలసదారులను ప్రభుత్వం తొలగించగా, ఇంకా 29,542 మందిని వదిలించుకునే పనిలో ఉంది. ఇలా తొలగిస్తున్న వారిలో అధికులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.కెనడా నుంచి బహిష్కరణకు గురైన వారిలో మెక్సికన్లు మొదటి స్థానంలో, భారతీయులు రెండో స్థానంలో ఉన్నారు. ఇప్పటివరకు 3,972 మంది మెక్సికన్లను, 2,831 మంది భారతీయులను కెనడా ప్రభుత్వం వెనక్కి పంపింది. ప్రస్తుతం కొనసాగుతున్న తొలగింపు ప్రక్రియలో ఇంకా 6,515 మంది భారతీయులు ఉన్నారని డాటా వెల్లడించింది.